క్లుప్తంగా

హామీల అమలులో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలం



బోధన్: రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడంలో పూర్తి విఫలమైందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేడపాటి ప్రకాష్‌రెడ్డి అన్నారు. మండలంలోని బర్దిపూర్‌లో గురువారం చాయ్‌పే చర్చ కార్యక్రమం నిర్వహించారు. మేడపాటి మాట్లాడుతూ.. నిరుద్యోగ భృతి ఇస్తానని హామీ ఇచ్చి కేసీఆర్ మోసం చేశారని ఆరోపించారు. ప్రజా సంక్షేమ పాలన, అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని తెలిపారు. త్వరలో జరుగనున్న ఎన్నికల్లో బోధన్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించాలని కోరారు. అంతకుముందు హనుమాన్ ఆలయంలో ఆయన పూజలు నిర్వహించారు. శ్రీ దైవదర్శనం చేసుకున్నారు. నాయకులు మనోహర్, నాయకులు పోశెట్టి, సాయరెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించాలి



బోధన్: త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బోధన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఆశీర్వదించి, గెలిపించాలని సాలూర మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలను కోరారు. మండలంలోని కుమ్మన్‌పల్లి గ్రామంలో గురువారం వారు గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలకు పార్టీ పథకాలను వివరించి, కరపత్రాలను పంపిణీ చేశారు. నాయకులు మందర్న రవి, అల్లె రమేష్, చిద్రపు అశోక్, నాయకులు పాల్గొన్నారు.

రోడ్లపై వాహనాలు నిలపొద్దు



బోధన్‌టౌన్(బోధన్): పట్టణ శివారులోని చెక్కి క్యాంప్ రోడ్డుపై వాహనాలు నిలపొద్దని, అధికారులు స్పందించి నిలిపి వాహనాలపై చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు గురువారం రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. కాలనీవాసులు మాట్లాడుతూ.. గంజ్ రోడ్డు నుంచి వచ్చే లారీలు రోడ్డుకు ఇరువైపులా నిలపడం వల్ల రాత్రి వేళలో ప్రమాదాలు చోటు చేసకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రోజుల క్రితం బైక్‌పై వస్తున్న కాలనీవాసి ఆగి ఉన్న లారీని ఢీకొని గాయపడ్డారన్నారు. సమస్యలను అధికారులకు, పోలీసులకు విన్నవించినా పట్టించుకోలేదని, ఇప్పటికైనా స్పందించి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు లారీలు నిలపకుండా చర్యలు చేపడుతామని హామీ ఇచ్చి రాస్తారోకోను విరమింపజేశారు. కౌన్సిలర్ శరత్ రెడ్డి, కాలనీ వాసులు ప్రసాద్, తదితరులు ఉన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్‌దే అధికారం



బోధన్‌టౌన్(బోధన్): రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచి, అధికారం సాధిస్తుందని పార్టీ పట్టణ అధ్యక్షుడు పాషా మోయినొద్దీన్ అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న నేతలపై బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేయడం సరికాదన్నారు. బోధన్ నియోజక వర్గంలో ఎంఐఎం పోటీ చేస్తే బీఆర్ఎస్ నాలుగో స్థానంలో ఉంటుందన్నారు. అనంతరం పట్టణంలోని 28వ వార్డులో కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు. నాయకులు హరికాంత్ చారీ, అబ్బగోని గంగాధర్‌గౌడ్, తలారి నవీన్, దాము, శ్రీనివాస్ రెడ్డి, దీన దయాల్, జహీర్, శంకర్, వహీద్, మున్నా తదితరులు పాల్గొన్నారు.

పంట రుణాల అందజేత



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం పిప్రి సొసైటీ పరిధిలోని రైతులకు గురువారం పంట రుణాల చెక్కులను సొసైటీ చైర్మన్ సోమ హేమంత్‌రెడ్డి అందజేశారు. వైస్ చైర్మన్ గుంగా లింగన్న, డైరెక్టర్లు ఇజాఫ్, మహేష్, సంజయ్, సీఈవో హన్మాండ్లు, రైతులు పాల్గొన్నారు.



బోధన్‌లోని విజయ సాయి హైస్కూల్‌లో..



సాలూరా మండల కేంద్రంలోని వాగ్దేవి స్కూల్‌లో..



బుస్సాపూర్ ప్రాథమిక పాఠశాలలో..



ఆర్మూర్‌లోని స్మైల్స్ స్కూల్‌లో..

బడుల్లో ఘనంగా బతుకమ్మ సంబురాలు



సాటాపూర్‌లోని పాఠశాలలో..



బోధన్‌లోని ఇందూర్ హైస్కూల్ ఆవరణలో..



బోధన్‌లో పాల్గొన్న డీఈవో దుర్గాప్రసాద్

సాక్షి నెట్‌వర్క్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థలు, పాఠశాలల్లో గురువారం బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థినులు, ఉపాధ్యాయినులు సాంప్రదాయ దుస్తులు ధరించి బడులకు తరలివచ్చారు. అనంతరం ఆయా విద్యాసంస్థల్లో విద్యార్థినులు, టీచర్లు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. పాఠశాల ఆవరణల్లో బతుకమ్మలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించి, అందరూ బతుకమ్మ ఆడారు. వేడుకల్లో విద్యార్థినుల నృత్యాలు అలరించాయి. బతుకమ్మ పండుగ విశిష్టతను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. అనంతరం బతుకమ్మలను స్థానిక చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు. ఆచన్‌పల్లిలోని ఇందూర్ హైస్కూల్ బతుకమ్మ సంబురాల్లో డీఈవో దుర్గాప్రసాద్ పాల్గొని, మాట్లాడారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగని పేర్కొన్నారు.



కమ్మర్‌పల్లి మిమిసి స్కూల్‌లో..



ఆర్మూర్‌లోని లోటస్ పాఠశాలలో..



ఏరాజ్‌పల్లి జెడ్పీహెచ్ఎస్‌లో..



రెంజర్ల విజ్ఞాన్ పాఠశాలలో..



వేంపల్లి ప్రాథమిక పాఠశాలలో..



ఆర్మూర్‌లోని జెంటిల్ కిడ్స్ స్కూల్‌లో..



రుద్రూర్ మండలంలో..



రాకాసీపేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో..



కోటగిరి మండల కేంద్రంలో..



భీమ్‌గల్‌లోని నారాయణ పాఠశాలలో..



కోటగిరిలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు

మంత్రి ప్రశాంత్‌రెడ్డికి పరామర్శ





మంత్రి ప్రశాంత్‌రెడ్డికి ప్రగాఢ సానుభూతి తెలుపుతున్న జీవన్‌రెడ్డి.. మంత్రిని ఓదారుస్తున్న రిక్క లింబాద్రి

వేల్పూర్ : మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి తల్లి వేముల మంజుల మృతిచెందడంతో పీయూసీ చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి గురువారం రాత్రి మంత్రిని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రశాంత్‌రెడ్డి తల్లి మంజుల అంత్యక్రియలకు సీఎం కేసీఆర్ శుక్రవారం వేల్పూర్‌కు రానున్నట్లు బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి. సీఎం హెలిప్యాడ్ కోసం వేల్పూర్‌లోని మినీ స్టేడియంను సిద్ధం చేశారు. ఉదయం పదిన్నర గంటలకు హెలిప్యాడ్ ద్వారా వేల్పూర్‌కు చేరుకొని 11 గంటలకు స్థానిక వైకుంఠధామంలో జరిగే అంత్యక్రియల్లో పాల్గొంటారని తెలిపారు.

మంత్రికి ఓదార్పు

హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో తల్లి మంజుల మరణించిన విషయం తెలియగానే వేల్పూర్‌లో ఉన్న మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి బోరున విలపించారు. అలాగే మంత్రి ఇంటికి చేరుకున్న రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ రిక్క లింబాద్రి, ఐ ఐహెచ్ఎఫ్ చైర్మన్ డాక్టర్ మధుశేఖర్, మంత్రి వియ్యంకుడు దయానంద్‌రెడ్డి ఆయనను ఓదార్చారు.

బాజిరెడ్డి సంతాపం

డిచ్‌పల్లి : మంత్రి ప్రశాంత్‌రెడ్డి తల్లి మృతికి రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ తన సంతాపాన్ని ప్రకటించారు. ప్రశాంత్‌రెడ్డి, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం కల్పించాలని, మంజులమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని పేర్కొన్నారు.

కష్టపడితే సాధించలేనిది ఏదీలేదు

మోపాల్: కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదని, మీరు పొందిన పోలీస్ ఉద్యోగం దీనికి నిదర్శనమని జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ పేర్కొన్నారు. గతంలో బాజిరెడ్డి కోచింగ్ సెంటర్ ద్వారా కోచింగ్ తీసుకొని పోలీసు ఉద్యోగం సాధించిన యువతీ యువకులు గురువారం ఎమ్మెల్యే నివాసంలో బాజిరెడ్డి జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. జగన్ మాట్లాడుతూ.. బాజిరెడ్డి కోచింగ్ సెంటర్ ద్వారా శిక్షణ తీసుకొని ఉద్యోగం పొందిన వారికి అభినందనలు తెలియజేశారు. నూడా చైర్మన్ ఈగ సంజీవరెడ్డి, కోచింగ్ డైరెక్టర్, డా. నీరడీ దినేష్, నాయకులు దేవేందర్, జెడ్పీటీసీ ఇంద్రలక్ష్మి నర్సయ్య, తిరుమల్ పాల్గొన్నారు.

పేదలకు ఇళ్లస్థలాలు ఇచ్చేవరకూ ఉద్యమిస్తాం



మోపాల్(నిజామాబాద్‌రూరల్): అర్హులైన నిరుపేదలకు ఇళ్లస్థలాలు ఇచ్చే వరకూ ఉద్యమం కొనసాగుతోందని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా నగర కార్యదర్శి సుధాకర్ పేర్కొన్నారు. నగర శివారులోని బోర్గాం(పి) ప్రభుత్వ భూమిలో నగర కమిటీ ఆధ్వర్యంలో ఇళ్లస్థలాల కోసం చేపట్టిన భూపోరాటం గురువారం ఉద్రిక్తంగా మారింది. నిజామాబాద్ ఏసీపీ కిరణ్‌కుమార్, సీఐ వెంకటనారాయణ, ఎస్సైలు మహేష్, గంగాధర్, తహసీల్దార్ ఖాజా ఖుద్బుద్దీన్, డీటీ మునీరుద్దీన్, ఆర్ఐ రాజేశ్వర్, సర్వేయర్ స్వప్న రెండోరోజు ప్రజాపంథా నాయకులతోపాటు పేదలతో చర్చించారు. వెంటనే స్థలంలో నుంచి వెళ్లాలని, కబ్జా చేయడానికి వీలులేదని పోలీసులు సూచించారు. వారు వెళ్లకపోవడంతో పోలీసులు అదుపులోకి తీసుకుని నాలుగో టౌన్‌కు తరలించారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక



పార్టీలో చేరిన బుస్సాపూర్ గ్రామస్తులతో సునీల్

బాల్కొండ: మెండోరా మండలం బుస్సాపూర్ గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు సామ సాయరెడ్డి, మాజీ సర్పంచ్ అంజయ్య, మాజీ ఉప సర్పంచ్ నూతపల్లి శ్రీనివాస్‌లతో పాటు గ్రామానికి చెందిన 50 మంది బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ నాయకుడు ముత్యాల సునీల్‌రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ముత్యంరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భీమ్‌గల్: మండలంలోని గోన్‌గొప్పుల గ్రామానికి చెందిన పలువురు గురువారం కాంగ్రెస్‌లో చేరారు. వారికి కాంగ్రెస్ నాయకుడు ముత్యాల సునీల్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. సునీల్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ప్రజలు అహంకారాన్ని ఓడించి ప్రేమను గెలిపించుకోవాలనుకుంటున్నారని తెలిపారు. 40 రోజులు కష్టపడి కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాలి



డొంకేశ్వర్(ఆర్మూర్): ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధికారంలోకి తేవాలని సర్పంచుల సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు గోర్త రాజేందర్ ప్రజలను కోరారు. డొంకేశ్వర్‌లో గురువారం ఆయన కాంగ్రెస్ పథకాలపై ప్రచారం నిర్వహించారు. సంతలో తిరిగి ప్రజలకు కరపత్రాలను అందజేసి కాంగ్రెస్‌కు ఓటు వేయాలని కోరారు. నాయకులు దేగాం గంగారెడ్డి, నందిపేట్, డొంకేశ్వర్ మండలాల అధ్యక్షులు మహిపాల్, గొడిశరం భూమేశ్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి తహసీల్దార్‌ను నియమించాలి

వర్ని: చందూరు తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న శాంతి ఈనెల 5నుండి సెలవుపై వెళ్లడంతో విద్యార్థులు, రైతులు నానా అవస్థలు పడుతున్నారని చందూరు మండల వైస్ ఎంపీపీ దశగౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నెలరోజుల పాటు తహసీల్దార్ సెలవుపై వెళ్లడంతో అనేక సమస్యలు ఎదురవుతున్నాయని వెంటనే జిల్లా అధికారులు స్పందించి చందూర్‌కు ఇన్‌చార్జి తహసీల్దార్‌ను నియమించాలని దశగౌడ్ కోరారు.

పోరాటాలతోనే సమస్యల పరిష్కారం



సమావేశంలో మాట్లాడుతున్న జయలక్ష్మి

ఖలీల్‌వాడి: ఐక్య పోరాటాలతోనే సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అంగీకారం తెలుపుతాయని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి పేర్కొన్నారు. నగరంలోని సీఐటీయూ కార్యాలయంలో గురువారం యూనియన్ విజయోత్సవ సభ నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కార్యకర్తలు ఐక్యంగా సమ్మె నిర్వహించడంతో ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి అంగీకరించిందన్నారు. యూనియన్ ప్రతినిధులు దేవగన్, స్వర్ణ, చంద్రకళ, రాజ సులోచన మంగాదేవి, శివరాజమ్మ, రమేష్ బాబు, శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

అంకాపూర్‌లో మహబూబాబాద్ రైతుల పర్యటన

పెర్కిట్(ఆర్మూర్): మహబూబాబాద్ జిల్లా మరిపెడ, తొర్రూర్ మండలాలకు చెందిన రైతులు గురువారం స్పందన సర్వే సొసైటీ ఆధ్వర్యంలో ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు అంకాపూర్‌లో సాగవుతున్న పంటలను ప్రత్యక్షంగా పరిశీలించారు. అలాగే అంకాపూర్ రైతులు వ్యవసాయంలో అవలంభిస్తున్న అధునాతన పద్ధతులను గురడిరెడ్డి కాపు సంఘం మాజీ కార్యదర్శి కేకే భాజన్నను అడిగి తెలుసుకున్నారు. సొసైటీ కార్యదర్శి సోమయ్య, రైతులు పాల్గొన్నారు.

క్షత్రియలో అమృత్ కలశ్ యాత్ర

పెర్కిట్(ఆర్మూర్): చేపూర్ క్షత్రియ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థులు అమృత్ కలశ్ యాత్ర నిర్వహించారు. స్మృతి వనం కోసం విద్యార్థులు తీసుకు వచ్చిన మట్టిని అమృత కలశంలో వేసి ఆత్మవందనం సమర్పించారు. అనంతరం విద్యార్థులు కలశాలతో ర్యాలీ నిర్వహించారు. కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలకు ఆర్వో ప్లాంట్ వితరణ

నందిపేట్ (ఆర్మూర్): మండలంలోని షాపూర్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో గురువారం కోరమండల్ సంస్థ ఆధ్వర్యంలో తాగునీటి ఆర్వో ప్లాంటును వితరణ చేశారు. కంపెనీ వైస్ ప్రెసిడెంట్ జీవీ సుబ్బారెడ్డి అలహాబాద్ బ్యాంక్ మాజీ డీజీఎం సుంకినేని కమలాకర్ రావు, సర్పంచ్ సౌజన్య మురళి, ఉపసర్పంచ్ ఆమందు మహేష్, కోరమండల్ సిబ్బంది ఏపీపీ భాస్కర్, మహేశ్వర్‌రెడ్డి, మనోజ్, పాపిరెడ్డి పాల్గొన్నారు.

క్రీడాపరికరాల అందజేత

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని ప్రభుత్వ బాలికల కళాశాలలో గురువారం లయన్స్ క్లబ్ అఫ్ ఆర్మూర్ నవనాథపురం ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌బుక్స్, వాలీబాల్స్, టెన్నీ కాయిట్స్ క్రీడాపరికరాలు పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షుడు మోహన్‌దాస్, కార్యదర్శి చెరుకు పృథ్వీరాజ్, చెన్నరవి, రాజన్న, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఏపీపీగా ఖాందేష్ శ్రీనివాస్



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ అసిస్టెంట్ సెషన్స్ కోర్టులో అడిషనల్ ప్రభుత్వ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పట్టణానికి చెందిన న్యాయవాది ఖాందేష్ శ్రీనివాస్ గురువారం నియమితులైయ్యారు. ఈమేరకు ప్రభుత్వం ఖాందేష్ శ్రీనివాస్‌ను ఏపీపీగా నియమిస్తు ఉత్తర్వులు జారీచేసింది.

జిల్లాస్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయి అండర్–19 రగ్బీ పోటీల్లో ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ దుర్గారెడ్డి తెలిపారు. ఈనెల 7న మోపాల్ హైస్కూల్లో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో విద్యార్థులు జ్ఞానంకుర్, సందీప్, స్టాండ్ బైగా నవీన్, ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారన్నారు. మహబూబాద్‌లో ఈనెల 13నుంచి 15వరకు జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారన్నారు. ఎంపికై న విద్యార్థులను గురువారం ఆయన అభినందించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

బోధన్: మండలంలోని సంగం గ్రామానికి చెందిన రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి మాతృమూర్తి చంద్రవ్వ గురువారం మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే షకీల్ పరామర్శించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్లు గిర్దావర్ గంగారెడ్డి, శరత్, పార్టీ నాయకులు ఉన్నారు.

నియామకం

బోధన్: మండలంలోని కల్దుర్కి గ్రామానికి చెందిన శివకుమార్ అప్పా మహారాజ్ బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా, బీజేవైఎం మండల అధ్యక్షుడిగా విజయ్ నియమితులయ్యారు. పట్టణంలో గురువారం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేడపాటి ప్రకాష్‌రెడ్డి వారికి నియామక పత్రాలను అందించారు. నాయకులు శ్రీధర్, మనోహర్, ప్రవీణ్, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

బాల్కొండ: బాల్కొండలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం విద్యార్థిని అంజలి రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికై నట్లు పాఠశాల ప్రత్యేకాధికారిణి భవాని గురువారం తెలిపారు. ఈమేరకు పాఠశాలలో విద్యార్థినిని పీఈటీ స్రవంతి, ఉపాధ్యాయులతో కలిసి ఆమె అభినందించారు. వనపర్తి జిల్లా సోలిపూర్‌లో త్వరలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో విద్యార్థిని పాల్గొంటారన్నారు.

గోమాతకు అంత్యక్రియలు

డొంకేశ్వర్(ఆర్మూర్): మండలంలోని గాదేపల్లిలో మృతిచెందిన ఆవుకు గురువారం ఓ రైతు సాంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు నిర్వహించారు. రైతు నర్సారెడ్డి గత కొన్నేళ్లుగా ఆవును పెంచుకోగా, గురువారం అకస్మాత్తుగా మరణించింది. ఈక్రమంలో ఆవుకు ఆయన సాంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు నిర్వహించారు.

సినిమాలు — తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	రాక్షసకావ్యం(తెలుగు)-1.45 నగిలేటి కథ(తెలుగు)-4.40 గాడ్(తెలుగు)-7.15 తంతిరాం(తెలుగు)-10.10
స్క్రీన్-2 –	మ్యాడ్(తెలుగు)-1.10,4.00,6.50 9.40
స్క్రీన్-3 –	జవాన్(తెలుగు)-11.15,2.40,6.05 9.30
స్క్రీన్-4 –	మధురపూడి గ్రామం(తెలుగు)-1.00 చిన్న(తెలుగు)-3.20 9.50 స్కంద(తెలుగు)-6.20